# 4. సంధి - పారిభాషిక పదములు

1. రెండు పదాలను కలిపేటప్పుడు వాటి మధ్య జరిగే క్రియను ఏమంటారు?
   ఎ) సంధి బి) సమాసం సి) విగ్రహవాక్యం డి) వాక్యం
2. పూర్వ పరస్వరములకు పరస్వరం ఏకాదేశమగుటను ఏమంటారు?
   ఎ) సమాసం బి) అలంకారం సి) వాక్యం డి) సంధి
3. రెండు అక్షరాలను తొలగించి ఒక అక్షరం వస్తే
   ఎ) ఆదేశము బి) ఏకాదేశము సి) ఆగమము డి) నిత్యము
4. కింది వాటిలో ఏకాదేశము కాని సంధి?
   ఎ) సవర్ణదీర్ఘ బి) గుణ సి) యణాదేశ డి) వృద్ధి
5. ఒక అక్షరాన్ని తొలగించినప్పుడు శత్రువులా వేరొక అక్షరం వచ్చి చేరితే
   ఎ) ఏకాదేశము బి) ఆగమము సి) వికల్పము డి) ఆదేశము
6. అక్షరం మిత్రునిలా వచ్చి చేరితే అది
   ఎ) ఆగమము బి) ఆదేశము సి) బహుళము డి) అన్యవిధము
7. విధించిన సంధికార్యము తప్పనిసరిగా జరిగితే
   ఎ) ఏకాదేశము బి) బహుళము సి) నిత్యము డి) విభాష
8. విధించిన సంధి కార్యము జరగక పోతే
   ఎ) అన్యవిధము బి) విభాష సి) నిషేదము డి) బహుళము
9. సంధికార్యము ఓసారి జరిగి, ఓ సారి జరుగకుండా ఉండటాన్ని ఏమంటారు?
   ఎ) విభాష బి) వికల్పము సి) వైకల్పికము డి) ఇవన్నీ
10. కింది వాటిలో అన్యవిధమునకు ఉదాహరణ?
    ఎ) మాయమ్మ బి) ఒకానొక సి) అతడిట్లు డి) మాటాడు
11. నిత్య, నిషేధ, వికల్ప, అన్య విధములను కలిపి ఏమంటారు?
    ఎ) ఆదేశము బి) బహుళము సి) ఆగమము డి) ద్విరుక్తము
12. ద్విరుక్తము పరరూపమును ఏమంటారు?
    ఎ) ద్విరుక్తము బి) ద్విత్వము సి) మొదటి రెండు డి) ఆమ్రేడితము
13. ఒకే పదాన్ని రెండుసార్లు చెప్తే?
    ఎ) ద్విత్వాక్షరం బి) సంయుక్తాక్షరం సి) సంశ్లేషాక్షరం డి) ద్విరుక్తము
14. హల్లు క్రింద అదే హల్లు ఒత్తుగా వస్తే అది ఏ అక్షరం
    ఎ) సంయుక్తాక్షరం బి) సంశ్లేషాక్షరం సి) ద్విత్వాక్షరం డి) ఇవన్నీ

SAKSHI

15. రెండు వేరు వేరు హల్లులు ఒక అచ్చుతో కలిస్తే అది

ఎ) ద్విత్వాక్షరం  బి) సంయుక్తాక్షరం  సి) ద్విత్వాక్షరం, సంయుక్తాక్షరం  డి) సంశ్లేషాక్షరం

16. కింది వాటిలో సంశ్లేషాక్షరం ఏది?

ఎ) త్న్న  బి) స్త్రీ  సి) త్ర్య  డి) ఇవన్నీ

17. అ ఇ ఉ ఋ లకు ఏమిపరమైతే వాటి దీర్ఘం ఏకాదేశంగా వస్తుంది?

ఎ) అసవర్ణాచ్చులు  బి) అచ్చులు  సి) సవర్ణాచ్చులు  డి) హల్లులు

18. కింది వాటిలో గుణములు ఏవి?

ఎ) అ, ఇ, ఉ, ఋ  బి) ఐ, ఔ, ఆర్  సి) ఏ, ఒ, ఆర్  డి) య, వ, ర

19. కింది వాటిలో గుణసంధికి ఉదాహరణ ఏది?

ఎ) మనోవేదన  బి) ఇతరేతర  సి) పయోనిధి  డి) ఇవన్నీ

20. ఇ, ఉ, ఋ లకు అసవర్ణాచ్చులు పరమైతే ?

ఎ) ఏ, ఓ, ఆర్  బి) వాని దీర్ఘము  సి) ఐ, ఔ, ఆర్  డి) య, వ, ర

21. 'ఋణార్ణం' ఈ పదాన్ని విడదీయగా

ఎ) ఋణ+ఋణం  బి) ఋణ+అర్ణం  సి) ఋణ+అర్ణం  డి) ఋణ+ఋణం

22. 'ఐ, ఔ, ఆర్' లను ఏమంటారు?

ఎ) యణ్ణులు  బి) గుణములు  సి) వృద్ధులు  డి) కళలు

23. అకారమునకు ఏమి పరమగునపుడు 'ఆర్' వర్ణము వచ్చును?

ఎ) ఇ, ఉ, లు  బి) ఏ, ఐ లు  సి) ఋ ౠ లు  డి) ఓ, ఔ లు

24. 'మరున్నగము' సంధికి ఉదాహరణ

ఎ) అనునాసిక సంధి  బి) శ్చుత్వసంధి  సి) జస్త్వ సంధి  డి) విసర్గ సంధి

25. 'జగన్మాత' పదమును విడదీయగా

ఎ) జగన్ + మాత  బి) జగము + మాత  సి) జగత్ + మాత  డి) జగత్తు + మాత

26. విసర్గకు ముందు ఆకారేతర అచ్చు ఉన్నపుడు విసర్గ ఎలా మారుతుంది?

ఎ) ఉకారముగా  బి) రేఫముగా  సి) షకారముగా  డి) ఓత్వముగా

27. కింది వాటిలో సవర్ణ దీర్ఘసంధి కానిది ఏది?

ఎ) పిత్రాజ్ఞ  బి) ముచ్చటాడు  సి) మొదటిరెండు  డి) భానూదయము

28. 'క చ ట త ప'లకు న, మలు పరమైతే వచ్చేవి?

ఎ) సరళములు  బి) పరుషములు  సి) గసడదవలు  డి) అనునాసికములు

29. 'దురాచారములు' అనే పదాన్ని విడదీయగా

ఎ) దుర + ఆచారములు  బి) దుర్ + ఆచారములు

సి) దుః+ ఆచారములు  డి) ఇవన్నీ

SAKSHI

30. 'సచ్ఛాత్రులు' ఈ సంధికి ఉదాహరణ

ఎ) శ్చుత్వసంధి బి) విసర్గసంధి సి) అనునాసిక సంధి డి) జస్త్వ సంధి

31. ఏ పదాలలోని 'స' కారం 'ష' కారం అవుతుంది?

ఎ) ఇస్ బి) ఉస్ సి) మొదటిరెండు డి) పునస్

32. ప్రథమ మీది పరుషాలకు ఆదేశముగా వచ్చేవి?

ఎ) క చ ట త ప లు బి) గ స డ ద వ లు

సి) గ జ డ ద బ లు డి) ఙ ఞ ణ న మ లు

33. ఉదంత తద్ధర్మార్థక విశేషణమునకు అచ్చు పరంబగునపుడు ఆగమంగా వచ్చేది?

ఎ) రుగాగమం బి) నుగాగమం సి) టుగాగమం డి) యడాగమం

34. కింది వాటిలో ఆమ్రేడిత సంధి పదం ఏది?

ఎ) అనేకానేక బి) ఇతరేతర సి) అప్పుడప్పుడు డి) ఇవన్నీ

35. అత్తునకు సంధి ఎలా జరుగుతుంది?

ఎ) నిత్యము బి) విభాష సి) అన్యవిధము డి) బహుళము

36. కర్మదారయంబున 'పేదాది' శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమగునపుడు ఆగమంగా వచ్చేది?

ఎ) టుగాగమం బి) రుగాగమం సి) దుగాగమం డి) నుగాగమం

37. ద్రుతప్రకృతికము మీది పరుషాలకు ఏమి వస్తాయి?

ఎ) క చ ట త ప లు బి) గ స డ ద వ లు

సి) గ జ డ ద బ లు డి) అనునాసికములు

38. తెలుగు సంధులలో నిత్యసంధి ఏది?

ఎ) ఉత్వసంధి బి) అత్వసంధి సి) ఇత్వసంధి డి) యడాగమ సంధి

39. 'చిట్టెలుక' అనే పదాన్ని విడదీయగా

ఎ) చిట్టి + ఎలుక బి) చిట్టె + ఎలుక సి) చిన్న + ఎలుక డి) చిఱు + ఎలుక

40. ఏ పదాలలోని ఇత్తునకు సంధి జరుగదు?

ఎ) ఏమ్యాదులు బి) క్రియాపదాలు సి) క్త్వార్థము డి) మధ్యమ పురుషక్రియలు

41. కర్మధారయమున 'ము' వర్ణమునకు బదులుగా వచ్చేవి ఏవి?

ఎ) పు, ంపులు బి) టుగాగమం సి) గసడదవలు డి) య వ రలు

42. 'నట్టిల్లు' అనే సంధి పదంలో ఆదేశంగా వచ్చేది?

ఎ) టు బి) ట్ట్ సి) ట్టి డి) ట్టు

43. 'అన్నలువురు' ఈ పదాన్ని విడదీయగా

ఎ) అ + నలువురు బి) అన్న + నలువురు సి) ఆ + నలువురు డి) ఆ+న్నలువురు

44. ఏ సమాసము నందు 'ఉ' కార, 'ఋ' కారములకు అచ్చుపరమైతే నుగాగమం వస్తుంది?

ఎ) షష్ఠీ సమాసం బి) ద్వంద్వ సి) కర్మధారయ డి) ఇవన్నీ

45. క్రియా పదములందలి ఇత్తునకు సంధి ఎలా జరుగుతుంది?

ఎ) నిత్యము బి) బహుళము సి) వైకల్పికము డి) తరచుగా

46. మాట్లాడే భాషలో అధికంగా రాని సంధి ఏది?

ఎ) ఉత్వసంధి బి) ఆమ్రేడిత సంధి సి) పుంప్వాదేశసంధి డి) సరళాదేశసంధి

47. 'ఆలము సేయుచు' ఈ సంధికి ఉదాహరణ

ఎ) ఉత్వసంధి బి) సరళాదేశసంధి సి) గసడదవదేశ సంధి డి)పుంప్వాదేశసంధి

48. కర్మధారయమున ఉత్తునకు అచ్చుపరంబగునపుడు ఆగమంగా వచ్చేది?

ఎ) న్ బి) ట్ట్ సి) ట్ డి) దు

49. 'పూర్వపు రోజుల్లో' ఈ సంధికి ఉదాహరణ

ఎ) త్రిక సంధి బి) గసడదవాదేశ సంధి సి) పుంప్వాదేశసంధి డి) సరళాదేశసంధి

50. 'కౌశికు జూచి' పదమును విడదీయగా

ఎ) కౌశికు + చూచి బి) కౌశికున్ + చూచి సి) కౌశికున్ + జూచి డి) ఇవన్నీ

51. నీ, నా , తన శబ్దములకు ఉత్తర పదం పరంబగునపుడు ఏమి వస్తుంది

ఎ) దుగాగమం బి) తుగాగమం సి) టుగాగమం డి) రుగాగమం

52. కింది వాటిలో త్రికములు ఏవి?

ఎ) అ, ఇ, ఎ బి) ఆ, ఈ, ఏ సి) అ, ఇ, ఏ డి) ఆ, ఇ , ఎ

53. కింది వాటిలో పడ్వాది సంధికి ఉదాహరణ ఏది?

ఎ) కష్టపడు బి) సూత్రంపట్టె సి) భయపడి డి) ఇవన్నీ

54. సమాసమునందు ఏ పదాల తొలి అచ్చు మీది వర్ణాలకు లోపం వస్తుంది?

ఎ) పేదాదులు బి) పేర్వాదులు సి) ప్రాతాదులు డి) ఏమ్యాదులు

55. 'వేషాలు' ఇది ఏ సంధి పదం

ఎ) సవర్ణ దీర్ఘ బి) ప్రాతాది సి) లులనల డి) అత్వ

56. ప్రాచీన కావ్య భాషకు పరిమితమైన సంధి ఏది?

ఎ) సరళాదేశసంధి బి) గసడదవాదేశ సంధి సి) సరళాదేశసంధి, గసడదవాదేశ సంధి

డి) యడాగమ సంధి

57. ప్రాతాది సంధిలో లుప్తశేషమునకు పరుషములు పరమైతే ఏమివస్తుంది?

ఎ) పరుషములు బి) టుగాగమం సి) నుగాగమం డి) దుగాగమం

**జవాబులు**

1) ఎ 2) డి 3) బి 4) సి 5) డి 6) ఎ 7) సి 8) సి 9) డి 10) బి11) బి12) డి13) డి14) సి 15) బి16) డి17) సి18) సి19) బి20) డి21) ఎ22) సి 23) సి 24) ఎ 25) సి 26)బి 27) సి 28) డి 29) సి30) ఎ 31) సి 32) బి33) బి 34) సి 35) డి 36) బి37) సి38) ఎ39) డి40) ఎ41) ఎ 42) బి43) సి44) ఎ45) సి 46) డి47) సి48) సి49) సి50) బి51) ఎ52) బి53) డి54) సి55) సి56) సి 57) సి

SAKSHI